# అత్తగారి పరాభవం

క్రిందటి దసరాకు మానాన్నగారు అక్కని బావని, పండుగకు ప్రయాణం చేయటానికి వెళ్ళారు. నాన్నగారు గుమ్మంలో కాలుపెట్టారో లేదో, లోపలనుంచి పెద్దగా మాటలు వినిపించినయి. ఏమిటా అని అలాగే నిలబడిపోయారు. మా అక్క అత్తగారయిన నరసమ్మగారు, పెద్దగాపోరుగావిడతో, "అయ్యో, వదినా మా వియ్యాల వారు నన్ను ఒక్క పండుగకూ పిలిచి ఎరుగరు" అంటూంది. "రక్షించావురా దేవుడా" అనుకుంటూ నాన్నగారు యింటిలోపలకు వెళ్ళారు. అక్క గబగబా చెంబుతో నీళ్లు యిచ్చింది.

కుశలప్రశ్నలు అయిన తరువాత "అక్కగారూ ఈ పండుగకు మీరు కూడా రావాలి" అన్నారు నాన్న. "అయ్యో నాయనా నేనెందుకు అమ్మాయిని, అబ్బాయిని తీసుకు వెళ్ళండి" అంది, యిందాక తను పోరుగావిడతో అన్నమాటలు మరచిపోయి "అలాగు కాదు మీరంతా రావాలి" అన్నారు నాన్న. "సరేలే రానంటే బెట్టు అంటారు వస్తాన్లే" అంది. ఇంతలో మా బావ వచ్చాడు. "ఏమోయ్, పండుగ యింకా నాలుగు రోజులే వుంది. రేపే ప్రయాణం, అమ్మగారు కూడా వస్తున్నారు" అన్నారు నాన్న. "నాకు సెలవు దొరకదు. ముందు అమ్మనీ మీ అమ్మాయినీ తీసుకు వెళ్లండి. పండుగ రేపనగా నేను వస్తాను" అన్నాడు బావ.

**బాదర్వాడ గీతాకుమారి**
(వయస్సు 15 సం॥ లు.)

ఆ మర్నాడే నరసమ్మత్తగారి అక్కనీ తీసుకొని మావూరు వచ్చారు నాన్న. వచ్చిన రెండు రోజులు బాగానే జరిగాయి. రేపు పండుగ అనగా ఆనాడు మధ్యాహ్నం 3 గంటలకు అమ్మ, అక్క పకోడీలు చేస్తున్నారు. ముందుగా నాన్న కాఫీ త్రాగి పండుగకు బట్టలు తేవడానికి బజా[illegible]కు వెళ్ళారు. అమ్మ వంట అంతా అయినతరువాత పెద్దవాళ్లు తినవచ్చునని ముందుగా పిల్లలకు పెట్టింది. మా బుజ్జిబాబు ఏం చేశాడంటే అత్తారు వత్తంగా పకోడీల పొట్లం తీసుకొని వాకిట్లోకి వెళ్ళి కూర్చున్నాడు. పకోడీలు చూసేసరికి నరసమ్మత్తగారికి నోరు వూరింది కాబోలు అటు యిటు చూచి గబగబా బుజ్జిబాబుదగ్గరకు వచ్చి "అబ్బాయ్ దాహం అవుతున్నాది మంచి నీళ్లు తీసుకురా" అంది. అది నిజమని వాడు తేవటానికి లోపలకు వెళ్లాడు. ఆవిడ అటు యిటు చూచి ఒక పకోడి నోట్లో వేసుకుంది. ఇదంతా నేను చాటునుంచి చూస్తూనే



సర్కస్
పిల్లా సుబ్బారావుశాస్త్రి (15) విజయవాడ.




వున్నాను. ఏం అవుతుందో అని లోపలకు వెళ్లాను. నన్ను చూసి గాబరాపడి మింగబోయింది. పకోడీ వేడి యింకా తగ్గలేదు. దానికితోడు మిరపకాయ నమిలిందో ఏమో వెంటనే కక్కేసుకుంది. పాపం కళ్ళల్లో నీళ్లు తిరిగాయి.

ఇంతలో అమ్మ, అక్క వచ్చారు. నాకు నవ్వు ఆగింది కాదు, పక్కన నవ్వేశాను. నేను నవ్వినందుకు అమ్మ కోప్పడింది. అమ్మ అంతా అర్థం చేసుకొని గబగబా పకోడీలు ప్లేటులో వేసుకొని వచ్చింది. ఆవిడ ఆ ప్లేటు విసిరికొట్టి ముఖమంతా నల్లగా చేసుకుని కూర్చుంది. ఇంతలో స్టేషనునుంచి బావ బజారునుంచి నాన్న వచ్చారు. బావని చూడ్డంతోనే ఆవిడ "ఒరేయి నేను వెళ్ళిపోతాను" అంటూ కూర్చుంది. అమ్మ, అక్క ఎంత బతిమాలినా వినలేదు. బావ విసిగెత్తి బండి తీసుకురావటానికి వెళ్లాడు. ఎవరితోనూ చెప్పకుండా బండి ఎక్కింది. నాన్న, బావ ఆవిడను బండి ఎక్కించేందుకు స్టేషనుకు వెళ్ళారు. మళ్లీ నాకు నవ్వు ఆగిందికాదు. ఏమిటే అని అక్క అడిగింది. నేను జరిగిందంతా చెప్పాను. "అవునే పకోడీలు అంటే ఆవిడకు యిష్టం" అంది అక్క నవ్వుతూ. ఆమె అప్పటినుంచి మళ్లీ మాయింటికి రాలేదు. ★

## గంగిరెద్దు

**పొట్టి రామమూర్తి**
(వయస్సు 14 సం॥)

ముఖముపై పట్టాలు!
మెడలోన గణగణలు
మెయినిండ శాలువలు!
కొమ్ములకు ఫించాలు
వెనుకాల బాజాలు!
ఎండలో కూడారు
ఎంతైన బాగుంది!
వెళ్ళివస్తానమ్మ
వెళ్ళివస్తాను!
వెళ్ళివచ్చి బువ్వ
వేగతింటాను!




అన్నయ్యా పరీక్ష పోయినట్టుందిరా తమ్ముడూ! —డి. బుల్లి బాబు, రామచంద్రపురం